TIMES OF VARTHA (19-02-24)R_times of varha main (13-2).qxd 2/19/2024 6:16 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 19 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 225 | పేజీలు 06 | వెల : 6/-


## ఇకపై వడ్డీ లేని
# డ్వాక్రా రుణాలు

- స్కీం వర్కర్లకు ప్రతినెలా జీతాలు చెల్లిస్తామని హామీ
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భద్రాచలం ఐటీడీఏ పాలకమండలి సమావేశానికి విచ్చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రం పట్ల స్పందించారు. సీఐటీయూ కోరిన డిమాండ్‌లలో ప్రధానమైన అంశం అంగన్వాడీ, తదితర స్కీమ్ వర్కర్లకు ప్రతినెలా 1వతేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని భట్టి హామీ ఇచ్చారు. అలాగే, బిల్లులను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని తెలిపారు. గత పదేండ్లుగా రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందటం లేదని, ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డాక గతంలో హామీ

ఇచ్చిన విధంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,కార్యచరణను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారికతకై మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధికి
# మెగా మాస్టర్ ప్లాన్

- అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాలుగా ముందుకు
- హైదరాబాద్ అభివృద్ధికి బాబు, వైఎస్, కేసీఆర్ కృషి
- ఈ సంప్రదాయం కొనసాగిస్తూనే మరింత ఉన్నతంగా..
- మేం స్వయంప్రకటిత మేధావులం కాదు..
- సొంత పనుల కోసమైతే నన్నెవరూ కలవొద్దు : రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత ప్రభుత్వాలు నగరాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్లు రూపొందించాయని, తాము తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. విజన్-2050 దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాలుగా తీసుకుని అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ నానక్‌రామ్ గూడలో రూ.17 కోట్లతో నిర్మించిన తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవనాన్ని ఆదివారం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలో కొత్తగా నిర్మించిన ఫైర్ స్టేషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిం



చారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరం ప్రపంచ నగరాలతో పోటీ పడుతోందని.. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, పాలకులు మారినా, పాత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తూ గత 30

మిగతా 6లో..

## యశస్వి జయహో

- డబుల్ సెంచరీ బాదిన యువ క్రికెటర్
- 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే సిరీస్‌లో 20కి పైగా సిక్స్‌లు బాదిన రికార్డ్
- రాజ్‌కోట్ టెస్ట్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ ఘన విజయం

**రాజ్‌కోట్ :** టెస్టు చరిత్రలో భారత్ రికార్డు విజయాన్ని నమోదు చేసింది. ఇప్పటి వరకూ 577 టెస్టులా 434 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకోవడం ఇదే తొలిసారి. ఐదో టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్‌లో జరిగిన మూడో టెస్టులో భారత్ ఈ ఘనతను నమోదు చేసింది. అంతకుముందు న్యూజిలాండ్‌పై సాధించిన 372 పరుగుల విజయమే అత్యధికం.ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యంలో దూసుకెళ్లింది. 557 పరుగుల భారీ లక్షంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఛేదనలో 122 పరుగులకే కుప్పకూలింది. సొంతగడ్డపై జరిగిన ఈ మ్యాచ్‌లో జడేజా ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో 112 పరుగులు, 2 వికెట్లు పడగొట్టిన జాదు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో చెలరేగి భారత విజయంలో కీలక భూమిక పోషించాడు.

### చెలరేగిన యశస్వీ, సర్ఫరాజ్..

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 196/2తో ఆదివారం ఆటను ఆరంభించిన టీమిండియా నాలుగు వికెట్లకు 430 పరుగుల వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. యశస్వీ జైస్వాల్ (214నాటౌట్), శుభ్‌మన్ గిల్ (91), సర్ఫరాజ్ ఖాన్ (68నాటౌట్) అదరగొట్టారు. నాలుగో రోజు ఆటను భారత్ నైట్‌వాచ్‌మన్ కుల్‌దీప్ యాదవ్ కుల్‌దీప్ యాదవ్ (27)తో కలిసి గిల్ స్కోరుబోర్డును ముందుకు నడిపాడు. అయితే సెంచరీ దిశగా సాగుతున్న గిల్ అనవవస పరుగుకు ప్రయత్నించి రనౌటయ్యాడు. ఆ తరువాత కాసేపటికే కుల్‌దీప్ కూడా ఔటయ్యాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన యశస్వీ జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ బ్యాట్ ఝుళిపించారు. శనివారం ఆటలో 104 పరుగుల వద్ద రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగిన జైస్వాల్ ఆదివారం బ్యాటింగ్‌కు దిగాడు. అండర్సన్ బౌలింగ్‌లో అతడు వరుసగా మూడు సిక్సర్లు బాదడం ఇన్నింగ్స్‌లో దూకుడు పెంచాడు.

# నవ భారతం నిర్మిద్దాం : మోదీ

- అబ్‌కీ బార్ చార్ సౌ పార్ మిషన్‌తో పని చేద్దాం
- ఎన్డీఏకు 400 సీట్లు వస్తాయని విపక్షాలూ అంటున్నాయి
- కాంగ్రెస్ బారినుంచి దేశాన్ని, యువతను కాపాడాలి
- బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పార్టీ శ్రేణులకు పిలుపు

హైదరాబాద్,ఫిబ్రవరి17 :నవ భారత నిర్మాణం కోసం కదలి రావాలని బీజేపీ శ్రేణులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. లక్ష్య సాధన కోసం రాబోయే 100 రోజులు ఎంతో కీలకమని, 'అబ్‌కీ బార్ చార్ సౌ పార్' మిషన్‌తో పనిచేద్దామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం కాకుండా దేశ నిర్మాణం కోసం పనిచేద్దామని సూచించారు. అభివృద్ధి ఎజెండా లేని కాంగ్రెస్ పార్టీ నుంచి దేశాన్ని, యువతను రక్షించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. భారతదేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఈ ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో జరిగే కార్యక్రమాలకు హాజరు కావాలంటూ చాలా దేశాలు తనను ఆహ్వానిస్తున్నాయని తెలిపారు. ఇండియాలో మోదీ మళ్లీ అధికారంలోకి వస్తారని ఆయా దేశాలు భావిస్తున్నాయని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు 400 స్థానాలు వస్తాయని మన దేశంలో విపక్షాలు సైతం నినదిస్తున్నాయని గుర్తుచేశారు. ఢిల్లీలో భారత్ మండపంలో రెండు రోజుల పాటు జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. బీజేపీ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 64 నిమిషాలపాటు ప్రసంగించారు. కాంగ్రెస్ సహా విపక్షాలపై నిప్పులు చెరిగారు. సొంతంగా అనుభవించడానికి అధికారం కోరుకోవడం లేదని, దేశానికి మేలు చేయాలన్నదే తన తపన అని స్పష్టం చేశారు.

### శతాబ్దాల సమస్యలను పరిష్కరించాం

దేశంలో శతాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కారించేందుకు సాహసం చేశామని మోదీ చెప్పారు. "500 ఏళ్ల నాటి అయోధ్య సమస్యను రామమందిర

మిగతా 5లో..

# చర్చలు విఫలం

- రైతు నేతలు, కేంద్రమంత్రుల మధ్య పురోగతి లేని చర్చలు
- పెరుగుతున్న మహిళా రైతుల సంఖ్య

హైదరాబాద్,ఫిబ్రవరి18: కనీస మద్దతు ధర చట్టం, రుణమాఫీ తదితర రైతుల డిమాండ్లపై రైతు నేతలు, కేంద్ర మంత్రుల మధ్య చర్చలు విఫలం అయ్యాయి. దీంతో ఉద్యమం కొనసాగుతోందని రైతులు ప్రకటించారు. హర్యానా సరిహద్దులో జరుగుతున్న రైతుల ఉద్యమం ఆరో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆదివారం చండీగఢ్ లోని మహాత్మా గాంధీ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎంజిఎస్ఐపిఎ) రైతు నాయకులతో కేంద్ర మంత్రులు నాలుగో విడత చర్చలు జరిగాయి. చర్చల్లో రైతు నేతలు కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) సమన్వయకర్త సర్వన్ సింగ్ పంధేర్, బికియు ఏక్తా (సింధుపూర్) అధ్యక్షుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ హాజరయ్యారు. కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర హౌం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రారు పాల్గొన్నారు. అలాగే పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మన్ కూడా చర్చల్లో

పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రులు, పంజాబ్ సీఎం హౌటల్ లో భేటీ అయి, రైతు ఆందోళనపై చర్చించారు. సమావేశానికి ముందు, పంధర్ మాట్లాడుతూ తమకు ఆశ ఉందని, బంతి ఇప్పుడు కేంద్రం కోర్టులో ఉందని అన్నారు.

### పెరుగుతున్న మహిళా రైతుల సంఖ్య

రైతు ఉద్యమం పెరుగుతున్న కొద్దీ మహిళా రైతుల సంఖ్య మరింత పెరుగుతోంది. మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూభోజన ఏర్పాట్లలో సహకరిస్తున్నారు. రైతు కుటుంబాలకు చెందిన

మిగతా 6లో..

## ఆ టైటిల్ ఏంటి..
# ట్రైలర్‌లో సీన్లేంటి?

- గాంజా శంకంపై టీఎస్ నాబ్ నజర్
- మార్చాలంటూ హీరో, దర్శకుడు, నిర్మాతకు నోటీసులు
- అభ్యంతరకరమైన సినిమా టైటిల్స్, సీన్లు, ట్రైలర్‌లపై దృష్టి
- గతంలో బేబీ చిత్రంలో దృశ్యాలపై కూడా స్పందించిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి18: తెలంగాణ స్టేట్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (టీఎస్-నాబ్) అధికారులు అవసరమైన సందర్భాల్లో సినిమాల 'సెన్సార్ బోర్డు'బాధ్యతల్నీ చేపడుతున్నారు. ఆయా చిత్రాల్లో మాదక ద్రవాల వినియోగాన్ని ప్రేరేపించేలా ఉన్న సీన్లు, టైటిల్స్ మార్చాల్సిందిగా ఆదేశిస్తున్నారు. గతంలో ఆనంద్ దేవరకొండ హీరోగా వచ్చిన 'బేబీ'చిత్రంపై స్పందించిన అధికారులు తాజాగా సాయి ధరమ్‌తేజ్ కథానాయకుడిగా రూపొందించిన 'గాంజా శంకర్'ను పరిగణనలోకి తీసుకున్నారు.

ఈ సినిమా టైటిల్ మార్చాలని, చిత్రంలోని సన్నివేశాల్లో

మిగతా 4లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 19-02-2024


## పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలుకై పోరాడండి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు కోసం పోరాడాలని ఐ ఆర్ టి యు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) నాయకులు శ్రామిక భవన్, కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు కరువు భత్యం (వీడీఏ) పెరిగిందన్నారు. వినిమయ ధరల సూచి 1696 నుంచి1809 పాయింట్లకు పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని,1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు పెరిగిందని తెలిపారు. ఈ పెరుగుదల 2024 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం (విడిఏ) 11.30 పైసలు పెరిగి 245 రూపాయల 8 పైసలు అవుతుందన్నారు. అదికూడా 2024 ఏప్రిల్ 01 నుంచి అమలు చేయాల్సి ఉందన్నారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల, గంపవాల, వాచ్ మెన్ లకు నెలకు 339 రూపాయల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల నమూన బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగుకు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించబడుతుందని తెలియజేశారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 7 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కాబట్టి పెరిగిన కరువు భత్యం అమలు చేయించుటకు పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్, జిల్లా అధ్యక్షుడు డి. రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకన్న, జిల్లా నాయకులు బి. లింగం పాల్గొన్నారు.

## కోరిన వరాలు తీర్చే వనదేవతలు సమ్మక్క - సారలమ్మ

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

భక్తులకు కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారలమ్మ మహా జాతర మొదలు కానున్నది. ఆసియా ఖండంలోని అతిపెద్ద జాతర మేడారం జాతరకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు వచ్చి అమ్మ ను దర్శించుకుని, మొక్కులు చెల్లిస్తారు. రాష్ట్రంలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నాలుగు రోజులపాటు జాతర కొనసాగనుంది. విగ్రహాలు లేని అతిపెద్ద జాతర మేడారం జాతర, జాతరకు దేశంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రత్యేక గుర్తింపు కలదు. గిరిజన ఆచారాలను, సాంప్రదాయాలను మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతిబింబిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే ఈ మహాజాతరకు దేశం నలుమూలల నుండి కోట్లాది జనం తరలి వచ్చి, అమ్మవార్లను దర్శించుకుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జాతర మొదలై నాలుగు రోజులపాటు జాతర కొనసాగగా, కుంభమేళ తర్వాత కోట్లాది జనం తరలివచ్చే ఏకైక జాతర మేడారం జాతర ప్రఖ్యాతి చెందింది. స్థానికంగా జిల్లాలో సింగరేణి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్, మందమర్రి (ఆర్కే 1 ఏ గని పరిసర ప్రాంతం) ఏరియాలో జాతర నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం సకల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించేందుకు పనులు నిర్వహిస్తుంది. అదేవిధంగా మంచిర్యాల గోదావరి నది ప్రాంతంలో జాతర నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. సుమారు గత 36 సంవత్సరాలుగా జాతర సింగరేణి ఏరియాలోని ఆర్కే 1 ఏ గని పరిసర ప్రాంతంలో 1988 నుండి దివంగత కే సురేందర్ బాబు, క్యాతనపల్లి మాజీ సర్పంచ్ అచ్యుతరావు, ప్రస్తుత సింగిల్విండో చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు, క్యాతనపల్లి మాజీ కో ఆప్షన్ సభ్యుడు కంభంగోని సుదర్శన్ గౌడ్, మరి కొంతమంది కలిసి పాలవాగు ఒడ్డున, అటవీ ప్రాంతంలో జాతర నిర్వహించుట ప్రారంభించారు. అత్యధిక సింగరేణి కార్మికులు మేడారం సమ్మక్క సారలమ్మను ఇంటి ఈలవేల్పుగా కొలుస్తుంటారు. ప్రతి రెండు సంవత్సరాలకొకసారి నిర్వహించే జాతరకు

గతంలో అటవీ ప్రాంతం గుండా రావడంతో సంస్థలో కార్మికుల హాజరు శాతం తగ్గి, దాని ప్రభావం సంస్థ ఉత్పత్తి లక్ష్యం పై పడేది. దానిని గమనించిన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు పాలవాగు ఒడ్డున స్థలాన్ని గుర్తించి, జాతర నిర్వహణ ప్రాముఖ్యతను సింగరేణి సంస్థకు వివరించారు. సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం 1988 నుండి 2010 వరకు జాతరను జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా, ప్రస్తుతం సింగరేణి సంస్థ , కార్మిక సంఘాలు ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో జాతరను నిర్వహిస్తున్నాయి. ఈసంవత్సరంతో 19 సార్లు జాతరను మేడారం జాతర తలపించే విధంగా నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్, కల్యాణకట్ట, స్నానఘట్టాలు, మరుగుదొడ్లు, క్యూ లైన్, వాచ్ టవర్, సీసీ కెమెరాలు, సింగరేణి వైద్య, రెస్క్యూ సిబ్బంది ప్రత్యేక స్టాల్స్, పోలీస్ సిబ్బంది , ప్రభుత్వ ఆరోగ్య వైద్య శాఖ స్టాల్స్ లను సింగరేణి యాజమాన్యం, జాతర కమిటీ ఏర్పాటు చేసింది. జాతర సందర్భంగా జాతర నిర్వహించు అటవీ ప్రాంతాన్ని అమ్మవార్ల గద్దెలను సింగరేణి యాజమాన్యం అత్యంత సుందరంగా అలంకరించి, భక్తులకు రోడ్డు, నీటి సౌకర్యం తదితర సకల సౌకర్యాలు సమకూర్చనుంది. ఫిబ్రవరి 21 కనక వనం, సాయంత్రం సారలమ్మ గద్దెకు వచ్చుట, 22న సమ్మక్క గద్దెకు వచ్చుట, 23న భక్తుల మొక్కులు చెల్లించుట, 24న అమ్మవార్ల వన ప్రవేశం ఉంటుందని జాతర నిర్వాహకులు, సింగరేణి యాజమాన్యం పేర్కొంది. పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, సింగరేణి కార్మికులు సమీపంలోగల ఏర్పాటు చేసిన సమ్మక్క - సారలమ్మ లను దర్శించుకుని , అమ్మవార్ల కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు. నేటి బుధవారం నుండి జాతర ప్రారంభం కానుండగా భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే ప్రాంతంలో జాతర కమిటీ సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుంది.మొక్కుల చెల్లింపులు... కిటకిటలాడుతున్న దుకాణాలు కోరిన కోరికలు తీర్చే వనదేవతలుగా ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మకు తమ కోరికలు నెరవేరితే భక్తులు తమ నిలువెత్తు బంగారం (బెల్లం), మేకతో అమ్మవారిని కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తుంది. జాతరకు కొన్ని రోజుల ముందుగానే భక్తులు తమ ఇంటి వద్ద అమ్మవార్లకు మొక్కులు చెల్లించడం జరుగుతుంది. దీంతో పట్టణంలో భక్తులు అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం), మేకలను మొక్కులు చెల్లిస్తుండటంతో పట్టణంలోని దుకాణాలు, మేకల మండీలు కిటకిటలాడుతున్నాయి. దుకాణాల వద్ద భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కు చెల్లించేందుకు దుకాణం యజమానులు ప్రత్యేక కాంటాలు ఏర్పాటు చేశారు. అమ్మవార్ల రోజులుగా కొలిచే బుధవారం, గురువారం శుక్రవార లతో పాటు సింగరేణి సెలవు దినమైన ఆదివారం అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లిస్తుండటంతో భక్తుల రద్దీ కొనసాగుతుంది.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గంపా నాగేశ్వర రావు స్థాపించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షకులు తదుపరి శిక్షణల కోసం నైపుణ్యం పైన ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వించారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ కన్వీనర్, జాతీయ శిక్షకులు శ్రీనివాస్ సోను శిక్షణ ఇచ్చినారు. కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎక్జిక్యూటివ్ డైరెక్టర్లు లబిషెట్టి మహేష్, నక్క నవీన్, కోఆర్డినేటర్లు విజయానంద్, మహేందర్, వివిధ జిల్లాల ట్రైనర్లు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ కౌన్సిల్ మీటింగ్ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిల్లీ లో జరుగుతున్న బిజెపి జాతీయ కౌన్సిల్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తో పాటు ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రెండో రోజు సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ, నరేంద్రమోడీ, అమిత్ షా హాజరయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఉద్దేశిస్తూ 370 నెంబర్ కాదని సెంటిమెంట్ అని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ నివాళుగా 370 సీట్స్ సాధించాలని, ఆర్టికల్ 370 రద్దు కోసం అయన జీవితాన్నే త్యాగం చేసారని, వచ్చే వందరోజులు పోలింగ్ బూత్ పైన కార్యకర్తలు దృష్టి పెట్టాలని, ప్రతి బూత్ నుంచి గతంలో కంటే 370 ఓట్లు ఎక్కువ వచ్చేల పనిచేయాలని, బిజెపి జాతీయ సమావేశంలో పార్టీ శ్రేణులకు మోడీ పిలుపునివ్వడం జరిగిందని తెలియజేసారు. మోడీ సర్కార్ హాట్రిక్ పక్క అని నడ్డ ధీమా వ్యక్తం చేశారన్నారు. ఇందూర్ నుంచి ప్రతినిధులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తో పాటు అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

టైమ్స్ అఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

మైనర్లకు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇస్తే సదర్ వాహన యజమానదారులకు శిక్ష తప్పవని కామారెడ్డి రూరల్ సిఐ రామన్ అన్నారు.మైనర్లకు మరియు లైసెన్స్ లేని వారికి ఏదైనా వాహనం మోటార్ సైకిల్ కారు) మరి ఏ ఇతర వాహనం నడపడానికి ఇస్తే ఒకవేళ సదర్ వాహనం వల్ల ఏదైనా ప్రమాదం జరిగి ఎవరి మరణానికి కారణమైతే సదర్ వాహనం ఇచ్చిన యజమాని/ తల్లిదండ్రులకు/ గార్డియన్ లపై ఐపీసీ 304. క్రింద మరియు ఏదైనా గాయాలకు కారణమవుతే సదరు వాహనం ఇచ్చిన యజమాని, తల్లి దండ్రులు గార్డియన్ లపై ఐపిసి 308. క్రింద కేసులు నమోదు చేయబడుతాయి. ఐపిసి 304 క్రింద 10 సంవత్సరాలు 308 ఐపీసీ క్రింద ఏడు సంవత్సరాలు శిక్షకారులవుతారు. కావున మైనర్లకు మరియు లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని హెచ్చరించారు.వాహనాలకు సమగ్రంగా రికార్డులు ఉన్న డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరమని ఎవరైనా వాహనదారుడు లేదా తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ చేస్తూ మైనర్లు పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులు తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే పూర్తి బాధ్యత వాహనదారుడే వహించాల్సి ఉంటుందన్నారు. కావున వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వడంలో అప్రమత్తంగా ఉండాలి లేకుంటే కట్టిన చర్యలు తప్పవని కామారెడ్డి రూరల్ సీఐ రామన్ అన్నారు కామారెడ్డి రూరల్ సిఐ రామన్ మాట్లాడుతూ రూరల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగిన రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపిన వెంటనే డయల్ 100 కు చేరువేయాలని కామారెడ్డి రూరల్ ప్రజలు పోలీసులకు సహకరించాలి కామారెడ్డి రూరల్ సిఐ రామన్ విజ్ఞప్తి చేశారు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్లకుండా పలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియత్రించవచ్చన్నారు వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిబంధనలు సూచనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని ప్రాణ నష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని అన్నారు

## కవి చెన్న శంకర్ కు మహతి సాహితీ చక్రవర్తి బిరుదుతో సత్కారం

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి చెన్న శంకర్ మహతి సాహితీ చక్రవర్తి బిరుదుతో సత్కారం అందుకున్నారు. కరీంనగర్ కు చెందిన కవి సంగమం వారు వంద కవితల పండుగను హైదరాబాద్ లోనీ రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ చెన్న శంకర్ కవిని శాలువ మెమొంటోతో సత్కరించి మహతి సాహితీ చక్రవర్తి బిరుదును ప్రదానం చేశారు. ఈ సభలో సిధారెడ్డి, ఏనుగు నర్సింహారెడ్డి,నాళేశ్వరం శంకరం, డాక్టర్ మామిడి హరికృష్ణ, మేక రవింద్ర, డాక్టర్ ఆడిగొప్పుల సదయ్య హాజరై ఈ బిరు దును అందజేశారు. ఈ సభలో చెన్న శంకర్ రచించిన 112 ఆటవెలది పద్యాలను సమర్పించారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన బోధన్ గౌడ సంఘం నాయకులు

టైమ్స్ అఫ్ వార్త-బోధన్

టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను బోధన్ గౌడ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను బోధన్ డివిజన్ గౌడ సేవా సమితి అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, నాయకులు సాయాగౌడ్ లు కలిసి పుష్ప గుచ్చం అందించి శు భాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, గౌడ జాతి రాజకీయంగా ఎదిగేలా ప్రోత్సహించాలని వారు ఆకాంక్షించారు.

## వేడుకగా మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక

### భారీగా తరలొచ్చి లోహిత్ రెడ్డి- భవాని దంపతులను దీవించిన ప్రజానీకం

### ఆకట్టుకున్న ' పీఎస్ఆర్ ప్యాలెస్' సెట్టింగ్.

### హాజరైన మంత్రులు భట్టి, కోమటి రెడ్డి, తుమ్మల, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు.

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

ఐదెకరాల్లో 'పీఎస్ఆర్ ప్యాలెస్' సెట్టింగ్.... ఇరవై ఐదు ఎకరాల్లో నోరూరించే వెజ్, నాన్ వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు.మరో నలభై ఎకరాల్లో వాహనాల పార్కింగ్. మొత్తంగా 70 ఎకరాల్లో జరిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి తనయుని వివాహ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. వారి స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన ఈ వేడుకకు ఉ మ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు తరలొచ్చి లోహిత్ రెడ్డి భవాని దంపతులను దీవించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - మాధురి దంపతులు ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి- శ్రీలక్ష్మి దంపతులు వేడుకకు విచ్చేసిన వారినిఅతిథి మర్యాదలతో ఆహ్వానించారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ వ్యాపార, వాణిజ్య రంగ ప్రముఖులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను దీవించారు.

### ఆకట్టుకున్న 'పీఎస్ఆర్ ప్యాలెస్ ' సెట్టింగ్...!

వధూవరులు ఆసీనులయ్యే వేదికను ఐదు ఎకరాల్లో సువిశాలంగా మలిచారు. పీఎస్ఆర్ ప్యాలెస్ పేరుతో రాజభవనం ఆకృతిలో భారీ సెట్టింగ్ వేశారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా, ఆధ్యాత్మిక గోపుర నమూనాలో తీర్చిదిద్దిన ఈ భారీ సెట్టింగ్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ భవనానికి ఇరువైపులా కొండల మీది నుంచి జలపాతం జాలువారేలా, సహజసిద్ధంగా ఉండేలా మలచడం విశేషం. వీటితో పాటు.. ప్రత్యేక స్టాళ్లు, పచ్చని పూదోటలు, ఫౌంటెన్లు ఇలా అనేకం.. ఈ విశాల ప్రాంగణంలో ఆహ్లాదాన్ని పంచాయి.

### ఆహా ఏమిరుచి...!

వేడుకకు విచ్చేసిన అతిథులకు మొత్తంగా 12 స్టాళ్లను ఏర్పాటు చేసి విందు భోజనం పెట్టారు. పది స్టాల్లు నాన్ వెజ్, ఒక స్టాల్ వెజ్, మరో స్టాల్ వీఐపీ ల కోసం ఏర్పాటు చేశారు. చికెన్ బిర్యానీ, మటన్ బిర్యానీ, రొయ్యల వేపుడు, తందూరి చికెన్, మటన్ కర్రీ, గోంగూర బోటీ, యాట తలకాయ కూర.. రుమాలీ రోటీ.. ఇలా పలు రకాల నోరూరించే వంటకాలు విచ్చేసిన వారికి వడ్డించారు. భోజనం తర్వాత నాలుగు రకాల ఐస్ క్రీములు, సీతాఫల్ జ్యూస్, డబుల్ కా మీఠా, స్వీట్ ఖిల్లీ ఏర్పాటు చేసి అందరికీ పసందైన భోజనాన్ని అందించారు.

### ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లు

వేడుకగా వేలాదిగా ప్రజానీకం తరలివస్తారని ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్లుగా ఏర్పాట్లును చేశారు. పార్కింగు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా ఏర్పాట్లును చేశారు. ఏసీపీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాట్లును పర్యవేక్షించారు. ప్రథమ చికిత్స కేంద్రం, ఫైర్ సర్వీస్ ఇలా భద్రత పరమైన అన్ని జాగ్రత్తలను తీసుకోని వేడుకలను సజావుగా నిర్వహించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 19-02-2024


# విద్యారంగానికి ప్రాధాన్యతనివ్వాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకటి డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

విద్యారంగానికి ప్రాధాన్యతనివ్వాలని తెలంగాణ రాష్ట్ర) ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకటి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆర్మూర్ మోడల్ స్కూల్ లో జిల్లా కమిటి విస్తృత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పాఠశాలలో కనీసం సర్వీస్ పర్సన్స్ ని కూడా నియమించలేదని, కొత్త గురుకులాలను స్థాపించినప్పటికి విద్యార్థులకు తగిన వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. లోకల్ బాడీ ఉపాధ్యాయులకు సంవత్సరాల తరబడి బదిలీలు, ప్రమోషన్లు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. 317 జీవోను తీసుకువచ్చి ఉపాధ్యాయులను చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యేలా చేసి తమ కుటుంబాలకు దూరం చేసిందన్నారు. తను అధికారంలోకి వచ్చిన నుంచి ప్రతి ఏటా బడ్జెట్లో విద్యారంగానికి ఒక శాతం నిధులు తక్కువ కేటాయించి 14.5 శాతం నుంచి 6.5 శాతానికి తగ్గించిందన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయలేదన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ సిబ్బందికి బేసిక్ పే ఇవ్వలేదని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేదని గుర్తు చేశారు. ఈ మధ్యనే కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం విద్యారంగానికి 15% నిధులు బడ్జెట్ లో కేటాయించాలని, ఉపాధ్యాయులకు టెట్ తో సంబంధం లేకుండా నెల నెలా ప్రమోషన్లు ఇచ్చి ప్రతి ఏటా బదిలీలు నిర్వహించాలని,317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులందరిని వారి వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, నూతన పిఆర్సి రిపోర్టును సాధ్యమైనంత తొందరగా తెప్పించుకుని ఉపాధ్యాయుల వేతన స్కేల్స్ మధ్య అంతరాలను తొలగించాలని, గురుకుల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ అమలు చేసి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు అందించి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. కేజీబీవీ, యుఆర్ఎస్ లతో పాటు సర్వ శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న వారికి సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తూ బేసిక్ పే చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులను,మూడు డి.ఏ. లను వెంటనే విడుదల చేయాలని,పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ ని నియమించాలని,ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, ప్రతి పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని, కొత్త గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని,ఉపాధ్యాయులు ఖాలీలను టిఆర్టి ద్వారా భర్తీ చేసి విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వేతన జీవులకు పది సంవత్సరాల క్రితం ఉన్న స్లాబ్ రేట్స్ అమలు చేసి ఇన్కమ్ టాక్స్ రూపంలో దాదాపుగా నెల నుంచి నెలన్నర వేతనాన్ని కోల్పోయే చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇవ్వడం అమానుషం అని అన్నారు. సిపిఎస్ విధానానికి మూలంగా ఉన్న పిఎఫ్ ఆర్డిఏ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్యానంద్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి మల్లేష్, జిల్లా కార్యదర్శులు సాయన్న, ఆనందం, రాజారామ్, బాబులు, పద్మావతి, మండల నాయకులు రాజేశ్వర్, రాజు, లింబగిరి స్వామి,నర్సయ్య,రవీందర్,రాజ నర్సయ్య, బావాయి, పుష్ప, భూమేశ్వర్ పాల్గొన్నారు.

## శుభ కార్యక్రమానికి హాజరైన డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాలకు హాజరై నూతన వదూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .ఈ శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు ఛైర్మెన్ భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

## బాన్సువాడ డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసి,స్వాగతం పలికిన ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ డీఎస్పీగా గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినటి.సత్యనారాయణ ని ఆదివారం ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి సత్యనారాయణ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు.అక్షరం,ఆరోగ్యం,అభివృద్ధి అనే నినాదంతో పనిచేస్తున్న సభ్యులను అభినందించారు. ఇవిదంగానే సమాజం కోసం పని చేయాలని,ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్, ప్రతినిధులు కుమ్మరి సాయి కుమార్,నక్క విజయ్కుమార్,సాయిలు,బైరపూర్ గంగన్న,శ్రీనివాస్ ,రెడ్డి పర్వన్న, తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను ఎత్తుకెళ్తున్నారన్న వార్తల్లో నిజం లేదు

### ఫేక్ న్యూస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివ నగర్ కామారెడ్డి

చిన్నపిల్లలను కిడ్నాపర్స్ ఎత్తుకెళ్తున్నారని అనుమానంతో వారిపై దాడులు చేయరాదని సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్ అన్నారు.కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని సదాశివనగర్,తాడ్వాయి,గాంధారి మండల ప్రజలకు గుర్తు తెలియని వ్యక్తులు గ్యాంగ్ వచ్చి చిన్న పిల్లలను ఎత్తుకెళ్తున్నారన వార్తల్లో నిజం లేదని అన్నారు. చిన్న పిల్లలు ఎత్తుకెళ్తున్నారని బయట జరుగుతున్న ప్రచారాల్లో ఎటువంటి నిజం లేదని అవన్నీ పుకార్లని స్పష్టం చేశారు. అటువంటి ఫేక్ న్యూస్ లతొ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. సామాజిక మధ్యమంలో అనేక దుష్ప్రచారాలు ఒకరి నుండి మరొకరికి పాత వీడియోలు పెట్టి ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. ఎలాంటి కిడ్నాప్ లు జరగలేదని మీకు గనక కిడ్నాప్లరు అని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## చట్టసభల్లో బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఎన్నో ఏండ్లగా బిసి ల న్యాయమైన డిమాండ్ ను అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసిన బిసి కుల గణన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, చట్టసభల్లో బిసి లకు రిజర్వేషన్లు కల్పించాలని, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్ కోరారు. సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొంటూ, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి ల కుల గణన బిల్లుపై తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ యూత్ అధ్యక్షుడు మూడారపు శేఖర్, ముఖ్య సలహాదారులు బేర వేణుగోపాల్, కోశాధికారి ఒద్దెం సాగర్, కార్యదర్శులు దేవరపల్లి ప్రభాకర్, మహారాజ్ సంపత్, కట్టుకోజుల వేణు, మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, నాయకులు బొల్లిశెట్టి రాజన్న, కడారి శ్రీధర్, ఉదారి శ్రీకాంత్, ఎదులపురం రాజు, గట్ల సారంగపాణి, రెడ్డి, ముష్కే రాకేష్, ఐలయ్య, దయ్యాల సదయ్య, పోచంపల్లి సత్యం, ముత్తునూరి కనకయ్య, శ్రావణ్ కుమార్, కొత్తగట్టు ఈశ్వర్, ముష్కే అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.....

టైమ్స్ ఆఫ్ వార్త ం బాన్సువాడ::

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని అప్నా ఏ వన్ గార్డెన్స్ లో బోర్లం క్యాంప్ మాజీ ఎంపీటీసీ దేవి సింగ్ కుమార్తె సాయి నిత్య ల వివాహానికి హాజరై నూతన వధూవరులు సాయి నిత్య- శ్రీకాంత్ లకు శుభాకాంక్షలు తెలిపారు.సిరిసిల్ల నియోజకవర్గం ఎల్లారెడ్డి పెట్ మండల కేంద్రములో బాన్సు వాడ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి కుమారుడు నిఖిల్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులు నిఖిల్ రెడ్డి-మౌనిక లకు శుభాకాంక్షలు తెలి పారు.ఈ వివాహాది శుభ కార్యాలకు బాన్సువాడ పట్టణ,మండల నాయకులు,ప్రజా ప్రతినిదులు,ఛైర్మెన్ ఉన్నారు.

## ఘనంగా పద్మశాలి తర్ప 16 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### అధ్యక్ష కార్యదర్శులుగా రాములు, రవి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

న్యాల్కల్ రోడ్ లో గల పద్మశాలి సంఘం తర్ప 16 నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు దీకొండ యాదగిరి సమక్షంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అవదూత రాములు, ప్రధాన కార్యదర్శి సబ్బని రవి కుమార్, కోశాధికారి బిల్ల లింబాద్రి, ఉపాధ్యక్షులు పెంటి దుర్గాదాస్, వాసం రవీందర్, సూరం రమేష్, సహాయ కార్యదర్శులు బొద్దుల రామకృష్ణ, వల్లకాటి ప్రణీత్, గంజి రాజు ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా సంఘ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకార్యాలు ఎల్లప్పుడూ ఉంటాయని యాదగిరి పేర్కొన్నారు. తదుపరి వర్కింగ్ ప్రెసిడెంట్ పులగం హనుమండ్లు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘన్ని అభివృద్ధి పదంలో నడిపి జిల్లా లోనే పేరు తెచ్చుకునే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం కార్యదర్శి ఏనుగందుల మురళి, మాజీ జిల్లా అధ్యక్షుడు సత్యపాల్, మాజి ఉపాధక్షుడు రవి, తర్ప 16 మాజి అధ్యక్షుడు దోర్నాల రాజు, సబ్బని ప్రసాద్, మ్యాన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ డైరెక్టర్ శరత్ మాతృమూర్తి దశదిన కర్మలో పాల్గొన్న

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

నిజామాబాద్ జిల్లా సాలుర మండలం సిద్దపూర్ గ్రామంలో డీసీసీబి డైరెక్టర్ శరత్ మాతృమూర్తి నాగేశ్వరి దశదినకర్మలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు చైర్మన్ వెంట ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మేము సైతం స్వచ్ఛంద సంస్థ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిప్పకుర్తి రాజనర్సు కు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచి మాన వత్వాన్ని చాటుకుంది. మండలంలోని మేడారం గ్రామంలో నివ సిస్తున్న చిప్ప కుర్తి రాజనర్సు క్యాన్సర్ వ్యాధితో బాధ పడు తుండగా, రాజనర్సు చికిత్స నిమిత్తం మేము సైతం సేవా సంస్థ దాతల సహ కారంతో సేకరించిన 10 వేల రూ పాయల నగదును శనివారం నయారా గ్రూప్ ఎండి సాహెూ, పెట్రోల్ బంక్ యజమాని, యోగా గురువు కొంపెల్లి రమేష్ చేతుల మీదుగా రాజనర్సుకు అందజేసి, ఉదారతను చాటుకుంది. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఎర్ర రాజు, బోరిగం వెంకటేష్, జైన శ్రీధర్, పట్టణ పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య, కామిని మార్కండేయ, సామల సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## సి సి రోడ్లు పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె ఆదివారం మండల కేంద్రం లోని అంతర్గత సి సీ రోడ్లు పనులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభం చేసి మాట్లాడారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా సుమారు ముప్పై లక్షల రూపాయలు రాష్ట్ర భారి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యులు పద్మావతి రెడ్డి ల సహకారం తో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు నెలల వ్యవధిలోనే ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేయడం తో కార్యకర్తలు అభిమానులు కష్ట పడి రాబోయే ఎన్నికల్లో మరింత పట్టు దల తో యం పి ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వెలుగు వీరయ్య గ్రామ మాజీ సర్పంచ్ గురి జాల వెంకయ్య మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సామ పెద వెంకట్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క ఉపేందర్ రెడ్డి పాల సొసైటీ చైర్మన్ బొడ్డు నర్సయ్య కారింగుల కనకయ్య మెట్టు నారాయణ రెడ్డి యల్లయ్య బొక్కయల్లా రెడ్డి హన్మరెడ్డి పుల్లయ్య నిమ్మన గోటి శ్రీకాంత్ రాములు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 19-02-2024


## ఘనంగా సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-
హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఆదివారం ప్రపంచ కార్మిక సంఘాల నాయకుడు, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి 95వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ నేతృత్వంలో ఏరియాకు చెందిన పలువురు ఐఎన్టియుసి నేతలు హాజరై, సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, సీనియర్ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, మిట్ట సూర్యనారాయణ, దేవి భూమయ్య, పుల్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో సింగరేణి డైరెక్టర్ విస్తృత పర్యటన

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-
ఏరియాలో సింగరేణి ఆపరేషన్స్ అండ్ పా డైరెక్టర్ ఎన్వికె ప్రసాద్ ఆదివారం ఏరియా జిఎం ఏ మనోహర్ తో కలిసి ఏరియాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఏరియాలో సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ప్రారంభించబోతున్న స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం పనులను పరిశీలించారు. అనంతరం ఏరియాలోని కేకే ఓసిపి ప్రాజెక్ట్ ను సందర్శించి, ఓసిపి మ్యాప్ లను పరిశీలించి, ఓసిపి ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించాడానికి కావలసిన సలహాలు, సూచనలు సంబంధిత అధికారులకు అందజేశారు. అదేవిధంగా కేకే ఓసిపి పునరావాస కేంద్రమైన పెద్దనపల్లి శివారులో పర్యటించి, అక్కడి పనుల పురోగతి వివరాలను సంబందిత అధికారులను నుండి ఆరా తీసి, వారికి తగు సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం ఏజీఎం నాగరాజు, సిమ్టార్స్ ఎస్ఓ విజయ్ కుమార్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, సివిల్ డిజిఎం నాగరాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-
అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సమ్మక్క సారలమ్మ జాతర స్పెషల్ బస్సులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జాతర తొలి బస్సును జెండా ఊపి, ప్రారంభించి, బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం చెన్నూరు నుండి 85 స్పెషల్ బస్సులను టిఎస్ఆర్టిసి నడిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో కల్వ పూడికతీత పనులు

### ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్తు బాన్సువాడ:
బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల్ కొత్తపల్లి క్యాంప్లో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సహకారంతో కొత్త పల్లి క్యాంపులో నిజాంసాగర్ 27 డిస్ట్రిబ్యూటర్ కెనాల్ పూడికతీత పనులు ఆదివారం స్టార్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి సెక్రెటరీ కొండారెడ్డి ,వార్డ్ మెంబర్ రమణారెడ్డి , దేవుని గుట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొర్ర జైపాల్ , కేతావత్ రవి , కోటిరెడ్డి, అట్లా సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, ఆర్. కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు పాపిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తుల తోపాటు కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్ఛార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, తదితరులు, పాల్గొన్నారు. నిజాంసాగర్ 27 డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ఆయకట్టు రైతులు ఏనుగు రవీందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# శాస్త్రీయతను కనుమరుగు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నేటి సమాజంలో శాస్త్రీయత అనేది పూర్తిగా లేకుండా చేయాలని చూస్తుందని విజ్ఞాన దర్శిని ఫౌండర్, అధ్యక్షుడు రమేష్ ఆరోపించారు. జిల్లాలోని శ్రీరాంపూర్ సిఐటియు కార్యాలయంలో ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మతోన్మాదం, సైన్స్, పాలకుల వైఖరి అంశంపై రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, 104 సంవత్సరాల చరిత్ర ఉన్న ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సంస్థకు కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రయోగాలు చేయకుండా డబ్బులు ఇవ్వడం లేదని, అదేవిధంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలోని సూడో సంస్థకు గత పది సంవత్సరాలుగా భారీలుగా నిధులు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. దేశంలో సైన్సు అభివృద్ధి చేయకుండా, ఆవు మూత్రమే సైన్స్ అని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల్లో ముఢతత్వాన్ని పెంచుతూ, కార్పొరేట్ సంస్థలు, దాని అధిపతులు ప్రజల సంపదను ఎంత దోచుకుంటున్నారో తెలియకుండా చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు నేర్చుకునే పాఠ్య పుస్తకాల్లోని శాస్త్రీయత పాఠలను సైతం తొలగించిందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు గడిచిన ప్రజల ఆకలి, నిరుద్యోగం, విద్యా, వైద్యం, ఉపాధి, కనీస వేతనం లాంటి సమస్యలు పరిష్కారం చేయకుండా, ప్రజల ఆలోచన విధానాన్ని మార్చడానికి అయోధ్య రామ మందిర ప్రతిష్టాపన అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలందరి మతం పేరుతో మూఢత్వంలోకి నెట్టివేస్తుందన్నారు. మతాన్ని సాధనంగా చేసుకొని, మరల జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కోసం బిజెపి ప్రభుత్వం ప్రజలన్ని కులం, మతం, ప్రాంతం, భాష అంటూ విడదీసి పాలిస్తుందని ఆరోపించారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విజ్ఞాన ప్రాచార సంస్థను గత ప్రభుత్వం నడిపిందని కానీ బిజెపి ప్రభుత్వం ఆ స్థానంలో ఆర్ఎస్ఎస్ అనుబంధంగా హర్యానా రాష్ట్రంలో పెట్టినటువంటి మూడవిశ్వాసాల ప్రభుత్వ సంస్థను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారంటే,దేశంలో బిజెపి విధాలు ఏ విధంగా ఉన్నాయో ప్రజలు గమనించాలని సూచించారు.శాస్త్రీయతను సమాజంలో పూర్తిగ లేకుండా చేసి ప్రజల్లో మూఢవిశ్వాసాలు పెంచడం,మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టడం,మరల అధికారంలోకి రావలనే బీజేపీ విధానాలకు ప్రజలు, విద్యార్థులు, యువత ఆలోచించాలన్నారు.ప్రజల్లో ఉన్న మూడ విశ్వాసాలను పారద్రోలి,శాస్త్రీయతను సమాజంలో తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని కోర్ కమిటీ సభ్యులు శోభారాణి,మహమ్మద్ అలీ, మహేష్, తోకల రాజేశం, బిడంకి చందు, కాదాసీ రవీందర్, కనకరపు అశోక్, దుంపల రంజిత్ కుమార్, మోహన్, మిడివెల్లి రాజు, సామల ఉమారాణి, దుర్గం సిద్ధార్థ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్నూరు కాపుల జర్నలిస్టు ఫోరం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### మున్నూరు జర్నలిస్టులు సంఘటితంతో ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ మున్నూరుకాపుల జర్నలిస్టు ఫోరం నూతన సంవత్సరం క్యాలెండర్, మూన్నూరుకాపు యూత్ ఫోర్స్ స్టిక్కర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లోలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా క్యాలెండర్, స్టిక్కర్లను ప్రముఖ మెజీషియన్ సామల వేణు, మూన్నూరుకాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, సీనియర్ జర్నలిస్టులు తులైల శ్రీనివాస్, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్ తో కలిసి ఆవిష్కరించారు. సామల వేణు మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వృత్తి ధర్మంలో ప్రజా సమస్యలను భుజాన వేసుకొని సొంత కుటుంబాలను సైతం మరిచిపోతారన్నారు. ప్రభుత్వం అండగా ఉంటే మరింత మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడుతారన్నారు. మూన్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్రంలోని జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో 5వేల మంది సభ్యత్వం ఉండడం సంతోషకరమని, అదే తరుణంలో పేద, మధ్యతరగతి జర్నలిస్టులకు సైతం అండగా నిలబడాలన్నారు. కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ కేవలం నలుగురైదుగురు సభ్యులతో ప్రారంభమైన జర్నలిస్టు ఫోరం 5వేల సభ్యత్వాలకు విస్తరించిందన్నారు. నేడు 33 జిల్లాల్లో కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఫోరానికి అనుబంధంగా యూత్ ఫోర్స్ ప్రారంభించాయని, మున్నూరుకాపు యువత ఎంతో ఉత్సాహంగా భాగస్వాములవుతున్నారన్నారు. రానున్న రోజుల్లో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్ తరగతులు ఏర్పాట చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎంకేజేఎఫ్ హైదరాబాద్, నల్గొండ, కరీంనగర్, సూర్యపేట జిల్లాల అధ్యక్షులు పగడాల అరుణ్ కుమార్, తుడి జనార్ధన్, వేల్పుల శ్రీనివాస్, వీరాంజనేయులు, మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు మేనేజింగ్ ట్రస్టీ ఆకుల వి. పాండురంగారావు, ట్రస్టీలు మందసూర్యప్రకాశ్, నిమ్మశంకర్, చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాలశ్రీనివాస్, సుంకరి రామూర్తి, ఆకుల రవీందర్, ఎడ్ల రంజిత్ పటేల్, విజయ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆభూతి శ్రీనివాస్, ఇప్ప రాకేష్ పటేల్,రాజు పటేల్,పంతం వెంకటేష్ పటేల్ , యూత్ ఫోర్స్ నాయకులు తోట సాయిచరణ్, అభిషేక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి పొంగలేటి రిసెప్షన్..

### భారీగా తరలిన మండల ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రాష్ట్ర రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడి రిసెప్షన్ వేడుకకు మండలం నుంచి రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల కార్యకర్తలు, పొంగులేటి శీనన్న అభిమానులు భారీగా తరలి వెళ్లారు .వెళ్లినటువంటి కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పసందైన భోజనాన్ని వడ్డించారు.

## విస్తృత వాహన తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తా వద్ద పట్టణ పోలీసులు విస్తృత వాహనాల తనిఖీ చేపట్టారు. ఆదివారం పట్టణ ఎస్సై పీటర్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. వాహనాల ధ్రువ పత్రాలను పరిశీలించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా విధించారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ వాహనాల పత్రాలు దగ్గర పెట్టుకోవాలని ద్విచక్ర వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని, అతివేగం ప్రమాదకరమని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి వాహనాన్ని జప్తు చేయడం జరుగుతుందని అన్నారు.

## ఐఎన్టియుసిహెచ్‌వన్ యూనియన్ డైరీ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

తెలంగాణ మెడికల్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్టియుసి హెచ్‌వన్ యూనియన్ మొదటి జిల్లా డైరీని కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హెచ్ వన్ యూనియన్ బలోపేతం చేయాలని, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఆశా కార్యకర్తల యొక్క సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని వారి న్యాయమైన సమస్యలను నిత్యం ఐఎన్టియుసి హెచ్‌వన్ యూనియన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ హుస్సేన్ , హెచ్ వన్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ కృష్ణారావు , ట్రెజరర్ సందీప్, సెక్రటరీ ధనలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ శివ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ,రామకృష్ణ, రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు నాగలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని
ఆదివారం చింతకాని మండలం ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కోడు మూరు గ్రామంలో జ్యోతి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. అధ్యక్షులుగా నాగు బండి వెంకట నారాయణ, ప్రధాన కార్యదర్శిగా చల్లా కృష్ణారావు కోశాధికారిగా కొండా దుర్గా శంకర్ , ఉపాధ్యక్షులు ,కార్యదర్శులు, జాయింట్ కార్యదర్శిలు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ కోశాధికారి మరియు పిసిసి కోశాధికారి కాల్వ సుజాత మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ సాధన కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి కార్పొరేషన్ సాధిస్తానని పేద వైశ్యులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేస్తానని చెప్పినారు .కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవకి వాసుదేవరావు ,కొదుమూరి జగన్నాథం ,కే మృత్యుంజయరావు, నగర ఆర్యవైశ్య అధ్యక్షులు గొల్ల రాధాకృష్ణ మూర్తి, మండల మాజీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, జవాజి వీరాంజనేయులు, ఖమ్మం సాయి నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు తేలు కుంట్ల ఓంకార్ ,తెలుకుంట్ల ధనుంజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి డివిజన్ ఏసిపి కాపుగంటి శ్రీనివాసరావుకి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి
కూకట్ పల్లి డివిజన్ ఏసిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కాపుగంటి శ్రీనివాస్ రావుని కూకట్పల్లికి చెందిన పలువురు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు, అనిల్ రెడ్డి, గడ్డమీది రవి సాగర్, నాగ మహేష్, అనిల్ రాజ్, బాబు,మోయి, అక్సర్ ,రాజు, నరసింహారెడ్డి, నితీష్ గౌడ్ తదితరులు ఏసిపిని కలిసిన వారిలో ఉన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 19-02-2024


# నవ భారతం నిర్మిద్దాం : మోదీ

(మొదటి పేజీ తరువాయి)..

నిర్మాణంతో పరిష్కరించాం. ఏడు దశాబ్దాల తర్వాత ఆర్టికల్ 370 నుంచి జమ్మూకశ్మీర్‌కు విముక్తి లభించింది. మూడు దశాబ్దాల తర్వాత మహిళ రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ చట్టాలు తెచ్చాం. పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. నా సొంతింటి గురించే ఆలోచించుకుని ఉంటే ఇంతమందికి ఇళ్లు నిర్మించివ్వడం సాధ్యమయ్యేది కాదు. మూడోసారి అధికారంలోకి వచ్చాక భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారుస్తాం. సీఎంగా, ప్రధానిగా ఎంతో సాధించారు, ఇక విశ్రాంతి తీసుకోండని ఓ సీనియర్ నాయకుడు నాతో అన్నారు. నేను రాజనీతి, రాష్ట్రనీతి కోసం పని చేస్తా. ఛత్రపతి శివాజీ ఆశయాలే నాకు స్ఫూర్తి" అన్నారు.

### దేశాన్ని విభజించే పనిలో కాంగ్రెస్

భాష, ప్రాంతం ఆధారంగా దేశాన్ని విభజించే పనిలో కాంగ్రెస్ పార్టీ నిమగ్నమైందని ప్రధానమంత్రి దుయ్యబట్టారు. దేశ సైనికుల నైతిక స్థైర్యాన్ని, మనోధైర్యాన్ని దెబ్బతీసే పాపం కాంగ్రెస్ చేసిందన్నారు. సైన్యం సాధించిన విజయాలపై ప్రశ్నలు లేవనెత్తిందని విరుచుకుపడ్డారు. దేశానికి రఫెల్ యుద్ధ విమానాలు రాకుండా అడ్డుకొనేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి అభివృద్ధి ఎజెండానే లేదన్నారు. బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలను కాంగ్రెస్ పెంచి పోషించిందని విమర్శించారు. గతంలో ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ ఇప్పటికీ కుట్రలు చేస్తోందన్నారు. దేశాభివృద్ధి పట్ల ఎలాంటి ప్రణాళిక లేని ఆ పార్టీ విచ్చలవిడిగా హామీలు ఇస్తోందని ఆక్షేపించారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని దెబ్బతీసేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు.

## ఇందిరానగర్ ఇళ్ల స్థలాలు విక్రయిస్తున్నారని అసత్య ప్రచారం..!

### కొందరు అభివృద్ధిని అడ్డుకునేందుకు అసోసియేషన్ పై బురద చల్లి అసత్య ప్రచారాలు చేస్తున్నారు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్‌లో గల 200, 201, సర్వే నెంబర్ లలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి అట్టి స్థలంలో ఇండ్లు నిర్మించు కుంటున్నారు. ఈ క్రమంలో తమపై వస్తున్న ఇళ్ల స్థలాలను విక్రయిస్తున్నారని ఆరోపణలు పూర్తిగా నిరాధారనమైనవని అసోసియేషన్ అధ్యక్షుడు గోవు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి వారి మధు గౌడ్ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ప్రధానంగా గత 55 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని కుటుంబ సభ్యులతో నివాసముంటూ కూలిపని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని, ఈ తరుణంలో ఎలాంటి వసతులు లేని బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించుకునేందుకు అప్పటి స్థానిక ఎంపీ రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు సహాయ సహకారాలతో ఇంద్రానగర్ బస్తీలో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర సౌకర్యాలు కల్పించుకుంటూ అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ఓర్వలేక అసోసియేషన్ పై బురద చల్లి అసత్య ప్రచారాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఆరోపణలు చేసే వారు వాస్తవాలు తెలుసుకుని బస్తీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఇంద్రానగర్ అసోసియేషన్ సభ్యులకు సహకరించాలని వారు హితవు పలికారు.

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సిరిసిల్ల రాజయ్య

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ తూము వేణు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య ని, ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన మల్కుడ్ రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ తూము వేణు...

### శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా..

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..

### ప్రతి బస్తి నమ్మకం నెరవేరుస్తాం, పేద వాడి అండ కాంగ్రెస్ జెండా

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మియపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగరలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి,బస్తి స్థానిక ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రతి బస్తీలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటామని,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా స్థానిక ఇళ్ల పట్టాలు,మంజీర పైప్ లైన్ మరియు నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ సమస్యలను జగదీశ్వర్ గౌడ్ దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోర్దినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,నల్ల సంజీవ రెడ్డి,మనెపల్లి సాంబశివరావు,ప్రతాప్‌రెడ్డి,నడిమిట్టి కృష్ణ, శంకర్, ప్రభాకర్, తుడుము అనిల్ కుమార్, రాములు, యాదగిరి, రవి కుమార్ గౌడ్, గిరి, అసిఫ్, సుమన్, సురేష్, రాంబాబు,నరేందర్ ముదిరాజ్, బాలు, నవీన్, ప్రవీణ్ కుమార్,శ్రీకాంత్, సత్యరాజ్, రాఘవేంద్ర, నర్సింహ, నరేష్, హరీష్, మహిళలు ప్రియదర్శిని, అనిత తదితరులు పాల్గొన్నారు.

## బాలాజినగర్ డివిజన్‌లోని ముళ్లకత్వ చెరువు పరిశీలన

### బఫర్ జోన్, ఎఫ్ టిఎల్‌లో నాలాలను కబ్జాలు చేయడం వలన బుగర్భజలాలు అవిరావుతున్నాయి : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో, నాలాలను కబ్జా చేసి స్థిర నివాసలు ఏర్పర్చడంవలన బుగర్భజలాలు అవిరావుతున్నాయని వాటిని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. బాలాజినగర్ డివిజన్ లోని ముళ్లకత్వ చెరువును పరిశీలించడం జరిగింది అక్కడి చెరువు యొక్క నాలను, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో మట్టితో పూడ్చి రేకుల షెడ్లు వేసి కబ్జా చేయడం గమనించి, మండల రెవెన్యూ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగింది, ఆ యొక్క అధికారిని రేపటిలోపు సమగ్రమైన రిపోర్ట్ అందించాలని సూచించారు కబ్జాల్లో వున్నా ఎలాంటి వారినైనా నిర్దాక్షిణ్యంగా కలిచేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తూము సంతోష్, గోపాల్ రెడ్డి చున్ను భాయ్,నయీమ్ మొహమ్మద్, సచిన్, మోసిన్, నరేష్, టీంకు, మహిళా నాయకురాళ్లు, పుష్పా రెడ్డి, కల్పనా, రేష్మ పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - మధిర

మధిర లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న రాయపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోళ్ళ ఉద్ధండు కుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాలు వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.మధిర మున్సిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో దోర్నాల జాన్ బాబు, నాగలక్ష్మి దంపతుల నూతన గృహ ప్రవేశం మరియు వారి కుమార్తెల ఓణీలు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు తల్లి ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అదే గ్రామంలో కంభంపాటి దాసు అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, తిరివిధుల వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, కాశీరావు, నాగేంద్ర, బోల్లేపోగు సత్యానందం, కంచేపోగు లాజరు, నాగయ్య, వీరయ్య, మనిబాబు, సాయి కుమార్ తదితరులున్నారు.

## చరణ్ ఇంటిరియర్స్ గ్రూప్ ఆఫీస్ ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

ఆదివారం రోజు లింగంపల్లి డివిజన్ ,సుప్రీం స్పోర్ట్స్ న్యూ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చరణ్ ఇంటిరియర్స్ ,డిజైన్ స్టూడియో సేల్స్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, చరణ్ ఇంటిరియర్స్ ,డిజైన్ స్టూడియో సేల్స్ వ్యాపారాభివృద్ధి చెంది పలు శాఖలను ఏర్పాటు చేయాలని కోరుకోవడం జరిగింది.

## మండల కాంగ్రెస్ బీసీ అధ్యక్షుడి గృహప్రవేశానికి హాజరైన జ్యోతి బీమ్ భరత్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

శంకర్‌పల్లి మండల పరిధి ఎల్వెర్తి అనుబంధ గ్రామమైన కొజ్జా గూడెంలో ఆదివారం మండల బీసీ సెల్ అధ్యక్షుడు శివ యాదవ్ గృహప్రవేశానికి రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. జ్యోతి సత్యనారాయణ వ్రతం పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివ యాదవ్ జ్యోతి బీమ్ భరత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి, ఎజాస్, ప్రశాంత్, కృష్ణారెడ్డి, శశి, హరి, శంకర్, శివ, బబ్లు, రాకేష్, లింగం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు : మున్సిపల్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

వేసవిలో దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం చలివేంద్రాన్ని పట్టణ పరిధిలో గోల్డెన్ మినీ గూడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్ తో కలిసి చైర్మన్, ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండె ఎండల్లో పాదచారులకు, ప్రజలకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దాతలకు చైర్మన్, ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్, నాయకులు తాజుద్దీన్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 19-02-2024


## రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను సన్మానించిన శేరి అనంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నియమితులయ్యారు. ఆదివారం శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షేరి అనంత్ రెడ్డి సిరిసిల్ల రాజయ్య నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకేపల్లి సుధీర్ రెడ్డి ని, షేర్ఇట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆక్రమణకు గురైన ఇంటి స్థలాన్ని విడిపించాలని షబ్బీర్ అలీకి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఓ దళిత మహిళకు చెందిన ఇంటి స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని తనకు కబ్జాదారుల నుంచి విడిపించి ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలాహదారు షబ్బీర్ అలీకి శనివారం వినతిపత్రం అందజేసినట్లు బాదితురాలు తెడ్డు నరసవ్వ తెలిపారు.బాధితురాలు తెడ్డు నర్సవ్వ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు టేక్రియాల్ కు చెందిన నర్సవ్వకు గతంలో ప్రభుత్వం ఇళ్లు లేని వారికి ఫ్లాట్లను మంజూరు చేసింది. అందులో తనకు ఫ్లాటును కేటాయిస్తూ తహసీల్దారు ఆదర్యంలో జారీ చేసిన దృవీ కరణ పత్రం సైతం తన వద్ద ఉందన్నారు. కొందరు టేక్రియాల్ కు చెందిన ఇతరులు ఫ్లాటు తమదని కబ్జాకు పాల్ప డ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గతంలో సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్, ఇతర గ్రామస్తుల దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. వారు సైతం ఫ్లాటు విషయమై ఎటువంటి అభ్యంతరం చెప్ప లేదని తెలిపారు. ఈ విషయంలో న్యాయం చేస్తామని గ్రామ పెద్ద మనుషులు హామీ ఇచ్చినా, ఇంత వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళ అని కూడా చూడకుండా తనను, తన సోదరుడు తెడ్డు సాయిలును సైతం కబ్జా చేసిన వ్యక్తులు బెదరింపులకు గురి చేశారన్నారు.తమకు అందరి మాదిరిగా ప్రభుత్వం మంజూరు చేసి ఇచ్చిన ఫ్లాటును తిరిగి ఇప్పించాలని షబ్బీర్ అలీని కోరారు.తనకు ఇప్పటికీ ఇల్లు లేదని ఆ ఫ్లాటు స్థలంలోనే చిన్న గుడిసె వేసుకొని జీవించే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా నిరుపేద దళిత మహిళ పట్ల దయచూపి ఆక్రమణకు గురైన ఇంటి స్థలం ఇప్పించాలని ఆయనను కోరారు.దీనిపై ప్రభుత్వ సలాహదారు షబ్బీర్ అలీ సాను కూలంగా స్పందించి ఖచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చా రని ఆమె తెలిపారు.

## తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)..



ఏళ్లుగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాయని చెప్పారు. నగర అభివృద్ధి కోసం పదేళ్ల చొప్పున పాలనలో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, కే.చంద్రశేఖర్ రావు కృషి చేశారని కొనియాడారు. మూడు దశాబ్దాలుగా రాజకీయాలు ఎలా ఉన్నప్పటికీ హైదరాబాద్ నగర అభివృద్ధి కొనసాగుతూనే ఉందని, ఫలితంగానే హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా మారిందని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధి పరంగా గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తూనే.. మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేసమయంలో గత ప్రభుత్వాలు సృష్టించిన సమస్యలనూ పరిష్కరిస్తూ, భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. నగర అభివృద్ధిపై తమ ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని, మేధావులమని తమకు తాము భావించబోమని, అభివృద్ధి విషయంలో అనుభవజ్ఞులు, నిపుణుల సలహాలతో ముందుకుసాగుతామని పేర్కొన్నారు. తమకు తాము మేధావులుగా వ్యవహరిస్తే అది మేడిగడ్డ చందంగా మారుతుందని గత ప్రభుత్వ నేతల తీరును ఎద్దేవా చేశారు. నగరంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, హైదరాబాద్ అభివృద్ధికి క్రెడాయ్, అధికారులు ఇచ్చే సూచలను తీసుకుంటామని చెప్పారు. నగరంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా మెట్రోను విస్తరిస్తున్నామని చెప్పారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఒవైసీ ఆస్పత్రి, చాంద్రాయణగుట్ట మీదుగా ఎయిర్‌పోర్ట్ వరకు.. మియాపూర్ నుంచి రామచంద్రాపురం వరకు.. రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు మెట్రోను విస్తరిస్తామని పేర్కొన్నారు. పారదర్శకంగా పాలన అందించే అధికారులకు గుర్తింపు ఉంటుందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అందరికంటే ముందుండేది అగ్నిమాపక సిబ్బందేనని, ప్రజల రక్షణ కోసం వారు ప్రాణాలకు తెగించి పోరాడుతారని కొనియాడారు. పోలీస్ శాఖ సిబ్బందికి మాదిరిగానే ఇన్సూరెన్స్‌తోపాటు అన్ని సౌకర్యాలను ఫైర్ విభాగానికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

### ఫార్మా సిటీ కాదు ఫార్మా విలేజ్‌లు

ఫార్మా సిటీపై కొంతమంది విష ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి 25 వేల ఎకరాల్లో ఫార్మా సిటీ నిర్మించడం వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు. ఫార్మా సిటీలో ఒక కాలుష్య పరిశ్రమ వచ్చినా మొత్తం కలుషితం అవుతుందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా చిన్న చిన్న క్లస్టర్‌లలో ఫార్మా విలేజ్‌లను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఫలితంగా పారదర్శకతతోపాటు కాలుష్యం చేయకుండా అయా సంస్థలపై బాధ్యత ఉంటుందన్నారు. ఆయా ఫార్మా విలేజీల్లో విద్య, వైద్యం, రవాణా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలోని 25 వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతో సిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

## చర్చలు విఫలం

(మొదటి పేజీ తరువాయి)..

మహిళలు తమ పిల్లలతో కలిసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వాస్తవానికి, పంజాబ్ నుండి రైతులు అధికంగా ఉద్యమంలో పాల్గొంటున్నారు. అమృత్‌సర్, లూథియానా, ఫిరోజ్‌పూర్ ప్రాంతాల రైతులు ఎక్కువగా వచ్చారు. గత 5 రోజులుగా రైతులందరూ కుటుంబానికి దూరంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆదివారం వారిని కలవడానికి వచ్చారు.

# పవిత్రం ఆ లక్ష్మీనరసింహస్వామి ఆలయం

## పవిత్ర పుణ్య క్షేత్రంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..

### దక్షిణ భారతదేశంలో ఏకైక అష్టముఖి పుష్కరిణి..

### ఈ నెల 25న జాతర..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల కొండల మధ్య వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం ఎంతో మహిమాన్వితమైనది. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయం ప్రసిద్ధిగా పేరుగాంచడంతో భక్తుల తాకిడి పెరగండంతో నిజామాబాద్ జిల్లాకే తలమానికంగా మారింది ఈహౌ నృసింహుని ఆలయం. కోరినవారికి కోరిన కోరికలు తీర్చేవాడు ఆ లక్ష్మీనరసింహుని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటూ అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు, సంతానం లేనివారికి సంతానం భక్తులు కోరిన వరాలను ఇస్తాడని విశ్వసిస్తారు. దేశంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో జానకంపేట్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పుణ్యక్షేత్రం ఒకటిగా వెలసింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోనే ఏకైకది గా చెప్పుకొనేహౌఅష్టముఖి కోనేరు (పుష్కరిణి) స్వామివారి ఆలయం వద్ద వెలిసి ఉండటం విశేషం. తమకున్న దోషాలను తొలగించుకోనేందుకు భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద కోనేరులో స్నానం ఆచరించడానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించడానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.

### శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ విశిష్టత..

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు దుష్టశిక్షణ శిష్టరక్షణార్థమై తమ భక్తులను రక్షించు కోవడానికి భక్త ప్రహ్లాదుని తండ్రి ఐన హిరణ్యకశిపుని సంహరించడానికి భూమండలం పై ఉన్న ప్రస్తుత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో ప్రత్యక్షమవుతాడు. హిరణ్యకశిపుడు కోరిక మేరకు నిరాయుదుడై ఉదయం కాకుండా రాత్రి సమయం కాకుండా సంధ్యా సమయంలో నరుడు కాకుండా జంతువు కాకుండా భూమిపై కాకుండా ఆకాశంలో కాకుండా కడపపై నరసింహ స్వామి అవతారంలో ఉగ్ర స్వరూపంతో వచ్చి తన చేతి గోళ్లతో హిరణ్యకశిపుని సంహరించి అక్కడి నుంచి వెళ్లిన స్వామి వారు అదే ఉగ్రరూపంతో దండకారణ్యంలో తిరుగుతూ జానకంపేట కు చేరి కొండ పైకి రాగానే రాగానే అలసిపోయి సేదతీరే ఉన్నారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ప్రతి అరణ్యానికి ఒక్కో ప్రత్యేకత ఉన్నట్టే దండకారణ్యానికి ప్రత్యేకత ఉంది. ఈ దండకారాణ్యంలో తపస్సు చేసుకుంటే కోరికలు నెరవేరుతాయని కలియుగ ప్రారంభంలో ఋషులు తపస్సు ఆచరించడానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ఈ స్వామివారి ఉగ్ర రూపాన్ని చూసి ధన్యులయ్యారు. అయితే ఇంత తపస్సు చేసి ఎంతో కొంత శక్తిని పొందిన తామే స్వామివారిని దర్శించ లేక పోతున్నామని ఋషులుహౌభావించారు. అయితే ఎన్నో పాప కర్మలను ఆచరించి రాగద్వేషాలు,స్వార్థపరత్వంహౌ కలిగి కళి ప్రభావంతో ఎన్నో విధాలైన కష్టాలను అనుభవిస్తున్న మానవుడు సామాన్యుడు కావున ఉగ్ర రూపంలో ఉన్న స్వామివారిని ఎలా దర్శించుకోగలడని కలత చెందారు. ఈ నేపథ్యంలో స్వామి వారిని శాంతింప చేయాలని నిర్ణయించిన ఋషులందరూ మహా తపస్సు ఆచరించి స్వామి వారిని సాక్షాత్కారం పొందారు. స్వామి వారి ఆదేశాల మేరకు ఈ కలియుగ అవతారమైన "సాల గ్రామం" ను ఘండకిహౌనదీ తీరం నుండి తీసుకు వచ్చి స్వామివారి నాభి(బొడ్డు)లోహౌప్రాణ ప్రతిష్ఠ చేయడం ద్వారా స్వామివారి శాంతమూర్తులు అయ్యారని పురాణాలు చెపుతున్నాయి, కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా విరాజిల్లు తున్నాడు.

### అష్టముఖి కోనేరు(పుష్కరిణి) విశిష్టత...

ఋషులు తపస్సు ఆచరించడానికి వచ్చి తపస్సు చేస్తున్న సమయంలో కళిపురుషుని యొక్క ప్రభావంచేహౌవిన్నోవిధాలైన ఆటంకాలు ఎదురై కళి ప్రభావం తట్టుకోలేక బ్రహ్మదేవుణ్ణి వేడుకొంటే, బ్రహ్మదేవునిహౌ ఆజ్ఞ మేరకు అష్ట ధిక్పాలకులు ఎనిమిదిహౌదిక్కుల్లో కాపలా ఉండి వారి మధ్యలో నీటిని ఉద్భవన చేసారు. తద్వారా ఋషుల తపస్సు కు ఎటువంటి ఆటంకం లేకుండా తపస్సును పూర్తి చేసుకొన్నారు.దీంతో వారికి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సాక్షాత్కారం కలిగి ఈ విధంగా వివరించారు.ఋషి పుంగవులారా తులసీ దేవి శాపంతో ఈ కలియుగంలో శిలనై జన్మించాను.దీనికిహౌపరిష్కారం ( ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పశుపతి నాథ్ ఆలయం నేపాల్ రాజధాని ఖాట్మండులో)హౌ గండకీ నది యందు కలదు, కావున ఆ 'సాలగ్రామం' తీసుకువచ్చి నా నాభియందుహౌప్రాణ ప్రతిష్ఠ చేయుము అని చెప్పెను. అప్పటినుండి శాంతమూర్తిగా ఉంటానని స్వామివారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మహత్మ్యార్యానికి ఋషులు అష్టదిక్పాలకులు గా ఉన్నారు కాబట్టి పుష్కరిణికి 'అష్టముఖి పుష్కరిణి' (కోనేరు)గా ప్రసిద్ధిగాంచినది. దీనికి మూల మంత్రం అష్టాక్షరీ నామం "ఓం నమో నారాయణాయా" అని కొనేరులో స్నానం ఆచరించి భక్తులు స్వామి వారిని దర్శించుకొంటారు.



### టెంపుల్ నిర్మాణం విశిష్టత...

జైన మత సాంప్రదాయాలను దశదిశలా విస్తరింప చేయాలని జైనమత ప్రవక్త మూడవ శతాబ్దంలో ఈ క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని టెంపుల్ నిర్మాణం చేసి టెంపుల్ వెనుక భాగంలో చిన్న గురుకులం ఏర్పాటు చేసుకుని ఆలయం కింది భాగంలో ఉన్న గృహాల్లో కాలాన్ని గడుపుచూ టెంపుల్ నుహౌకళాశాలల ఏర్పాటు చేసుకుని మత ప్రచారం చేసేవారు. టెంపుల్ ను జైనులు నిర్మించడానికి ముఖ్యకారణాలు వారి యొక్క ఆరాధ్య దైవం గజలక్ష్మి దేవిని ఆలయ ముఖ ద్వారం పై ఉంచడం, కులదైవమైన నాగేంద్రుణ్ణి ఆలయంలో ఉన్న ప్రతీ స్తంభంపై చెక్కించడం వారి ముఖ్య ఉద్దేశం. శత్రువైనా తన వద్దకు వస్తే మిత్రుని వలె చూడాలనే భావన. తద్వారాహౌరోద జంతువులైన సింహం, ఏనుగు జ్ఞానహీనులై ఉన్న ఆలయంలో ఆటలాడుతున్నట్లుహౌ స్తంభాలపై చెక్కించారు. ఈ టెంపుల్ మొత్తం రాయి తో నిర్మించారు. కాలక్రమేణా కాకతీయులు టెంపుల్ ని సందర్శించుకొని జైనులు నిర్మించిన గురుకులాన్ని శివాలయంగా నిర్మించి శివకేశ టెంపుల్ ల విశిష్టతను పెంచడం జరిగింది.

### స్వామి వారి బ్రహ్మోత్సవాలు...

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మాఘమాసం శుద్ధ అష్టమి మొదలుకొని మాఘమాస బహుళ ప్రతిపద వరకు జరుపబడును. ఈ యేడు ఫిబ్రవరి 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగును. మొదటి మూడు రోజులు అధ్యయనోత్సవం తదుపరి ఐదు రోజులు పాంచరాత్రాగమము ప్రకారం ధ్వజారోహణం,గోపూజ,పుణ్యాహవచనం, అంకురారోపనం, కల్యాణోత్సవం, పౌర్ణమి రోజున స్వామివారు సతీసమేతుడై విహారం చేయడానికి రథోత్సవం నిర్వహిస్తారు. బహుళ ప్రతిపద రోజున చక్ర పెరమాండ్లు, చక్ర స్నానానికై పుష్కరిణికి చేరుకొని స్నానం ఆచరించినంతటితో బ్రహ్మోత్సవాలు ముగియును. 2015లో టెంపుల్ వద్ద హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠాపన,శివాలయంలో శివ పంచాయతుల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రూర్బన్ పథకంలో భాగంగా ఆలయం వద్ద 45 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అలాగే కోటి రూపాయల రూర్బన్ నిధులతో ఆలయ కింది భాగంలోని స్థలంలో కల్యాణ మండపం నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్థల పరిశీలన సైతం చేయడం జరిగింది.

### ఈ క్షేత్రానికి జానకంపేట అనే పేరు రావడానికి గల కారణం..

పూర్వం ఈ గ్రామాన్ని "కిష్టాపురం" గా పిలిచేవారు నైజాం ప్రభువు శీలం జానకీబాయికి ఇనాముగా ఇచ్చిన కొన్ని గ్రామాలను చూసుకోవడానికి ఇందూరు (ప్రస్తుత నిజామాబాద్) పట్టణానికి చేరుకొని ఇందూరు పట్టణంలోఉన్న నీలకంఠేశ్వరుని దర్శించుకుని మాఘశుద్ధ సప్తమి రోజున స్వామివారి రథోత్సవం లో పాల్గొని అక్కడినుండి బయలుదేరి ఈ కొండపైకి చేరుకుని ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకుని అక్కడ జరుగు బ్రహ్మోత్సవాలను ఘనంగా జరపమని కొంత సైన్యాన్ని అక్కడే ఉంచి ఒక చిన్న పేటను(వారికి ఇండ్లను కట్టించి) అన్నివిధాలైన వసతులు ఏర్పాటు చేసెను. ఆ పేట(కాలనీ) జానకిబాయి ఆధీనంలో ఉంది కాబట్టి అప్పటి నుండి జానకంపేట అని వాడుకలోకి వచ్చింది.

### ముఖ్యమైన పర్వదినాలు...

నృసింహ జయంతి, ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, శనివారం అమావాస్య, శనివారం అష్టమి, బ్రహ్మోత్సవాలు, స్వాతి నక్షత్రంలో స్వామి వారి కల్యాణం మొదలైనవి ముఖ్య పర్వదినాలు. అష్టమి శనివారం, అమావాస్య శనివారాల్లో 50 వేలకు పై చిలుకు భక్తులు ఆంధ్ర తెలంగాణ,మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చేసి పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తున్నారు.

### దక్షిణ భారతదేశంలో ఏకైక అష్టముఖి కోనేరు...

దక్షిణ భారతదేశంలో గల ఏకైక అష్టముఖి పుష్కరిణీ ఈ క్షేత్రము నందు కలదు. కావున ఏళ్ల నాటి శనిదోషం కలవారు, సంతానం కోరేవారు, అష్టైశ్వర్యాలు కోరువారు, గ్రహబాధలు, రోగపీడితులు ఇటువంటి పర్వదినాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జానకంపేటకు చేరుకుని పుష్కరిణిలో స్నానం ఆచరించి అష్టాక్షరి మంత్రాన్ని జపించి పుష్కరిణి చుట్టూ 8 ప్రదక్షిణాలు చేసి గర్భాలయం చుట్టూ ఎనిమిది ప్రదక్షిణలు చేసిన ఎడల గ్రహ దోషాలు తొలగి పోవును, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.

### ఆలయానికి ఆదాయం.. భూములు... సిబ్బంది..

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ముఖ్య పర్వదినాలతో పాటు ప్రతి రోజు భక్తులు అందించే విరాళాలు, అలాగే ఆలయంలో జరిగే వివాహలతో టెంపుల్‌కు ఆదాయం సమకూరుతుంది. ఈ టెంపుల్ కు జానకంపెట్, ఠాణాకలాన్ గ్రామ శివారులో 34 ఎకరాల 36 గుంటల వ్యవసాయ, పోడు భూమి ఉంది. కొంతమేర వ్యవసాయ భూమి ద్వారా టెంపుల్ కు ఆదాయం సమకూరుతుంది.ఈ టెంపుల్ లో ఏడాదికి వంద లోపు వివాహాలు జరుగుతుంటాయి.వీటిద్వారా కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ టెంపుల్ దేవాదాయ ధర్మాదాయ శాఖా పర్యవేక్షణలో, ఓ కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్, ధర్మకర్తల మండలి, చైర్మన్,అర్చకుల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు,బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది.

### ఆలయం ఈఓ వేణు...

ఈ టెంపుల్ చరిత్ర సుమారు 1800 సంవత్సరాలహౌపైగానే ఉంటుంది .ప్రతీ సంవత్సరం లో వచ్చే శనివారం –అమావాస్య, శనివారం –అష్టమి పవిత్ర దినాల్లో ఈ అష్టముఖి కొనేరులో స్నానాలు ఆచరించేందుకు సుమారు 50 వేలకు పైగా వస్తూ ఉంటారు.అలాగే ఫిబ్రవరి లో స్వామి వారి బ్రహ్మోత్సవాలకు జిల్లా నలు మూలల నుండి వేలాదిగా తరలి వస్తారు.ఈ రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల సౌకర్యాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కల్పించడం జరుగుతుంది.ఈ టెంపుల్ కు ప్రాచీనమైన చరిత్ర ఉండడంతో భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. టెంపుల్ వద్ద రూర్బన్ పథకంలో 45 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, స్నానాల షవర్లు, బట్టలు మార్చుకునే గదులు,మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులు కొనసాగాయి. టెంపుల్ మొత్తం సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే సోలార్ లైటింగ్ ఏర్పాటు చేశారు.మున్ముందు ఈ టెంపుల్ కు మరింత భక్తుల తాకిడి పెరుగుతుంది.

## ఆ టైటిల్ ఏంటి.. ట్రైలర్‌లో సీన్లేంటి?

(మొదటి పేజీ తరువాయి)..

సైతం గంజాయి పండించడం, విక్రయించడం, వినియోగించడాలను ప్రోత్సహించేవిగా లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ మేరకు టీఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య శనివారం హీరో సాయి ధరమ్‌తేజ్, నిర్మాత ఎస్.నాగవంశీ, దర్శకుడు సంపత్ నందిలకు నోటీసులు జారీ చేశారు.

### 'బేబీ'లో వివాదాస్పదమైన ఓ సీన్...

మాదాపూర్‌లోని విఠల్‌నగర్‌లో ఉన్న ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న ఓ డ్రగ్ పార్టీపై టీఎస్ నాబ్ అధికారులు గతేడాది దాడి చేశారు. ఆ ఫ్లాట్‌లో కనిపించిన సీన్‌కు అప్పట్లో విడుదలైన 'బేబీ'సినిమాలోని సీన్లకు మధ్య సారూప్యత ఉందని అధికారులు తేల్చారు. దాంతో మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రేరేపించేలా ఉన్న ఆ సన్నివేశాలకు సంబంధించి చిత్ర యూనిట్‌కు నోటీసులు ఇచ్చారు. దీంతో అభ్యంతరకరమైన సీన్లు వచ్చినప్పుడు సినిమాలో వార్నింగ్ నోట్ వచ్చేలా దర్శకుడు చర్యలు తీసుకున్నారు.

### తాజాగా మరోసారి తెరపైకి వివాదం...

గత ఏడాది సెప్టెంబర్ నాటి 'బేబీ'చిత్రం తర్వాత ఈ వివాదం మళ్లీ తెరపైకి రాలేదు. తాజాగా శుక్రవారం ట్రైలర్ విడుదలైన గాంజా శంకర్ చిత్రం విషయంలో టీఎస్ నాబ్ కలగజేసుకుంది. ఈ సినిమా టైటిల్‌తో పాటు ట్రైలర్‌లో కనిపించిన సన్నివేశాలు సైతం యువత... ప్రధానంగా విద్యార్థులను గంజాయి వినియోగం, విక్రయం వైపు ఆకర్షించేలా ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ చిత్ర కథానాయకుడు గంజాయి వ్యాపారిగా కనిపిస్తున్నాడని, దీని ప్రభావంతో పలువురు ఆ దారిలో వెళ్లే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు.

ఈ మేరకు టీఎస్ నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య 'గాంజా శంకర్' సినిమా హీరోతో పాటు దర్శకనిర్మాతలకు నోటీసులు జారీ చేశారు. సినిమా టైటిల్‌తో పాటు అభ్యంతరకరమైన, గంజాయి, డ్రగ్స్ వైపు యువతను మళ్లించేలా ఉన్న వాటిని మార్చాలని స్పష్టం చేశారు. సినిమా పేరులో ఉన్న గాంజా అనే పదం తీసేయాలని కోరారు. అలా కాని పక్షంలో ఎన్డీపీఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.